
# విజయం
అక్షర సమరానికి నాంది..
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
పేజీలు : 08
శుక్రవారం /జూన్ 16 / 2023
https://vijayamdaily.com

## కార్మికులే పల్లె ప్రగతికి
# రథచక్రాలు

- పల్లెలన్ని ప్రగతి సాధించాలనేదే సీఎం కేసీఆర్ దృఢ సంకల్పం
- గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోంది
- పల్లెప్రగతి దినోత్సవం కార్యక్రమంలో స్పష్టం చేసిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
- పంచాయతీ కార్మికులను ఘనంగా సన్మానించిన మంత్రి పువ్వాడ

05లో..



ఖమ్మం ప్రతినిధి, జూన్ 15(విజయం న్యూస్): అన్ని ప్రాంతాలు సమానంగా ప్రగతి సాధించాలనే ఉద్దేశంతోనే గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం దృఢ సంకల్పంతో గ్రామాల స్వరూపమే మార్చేసిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు పురస్కరించుకుని గురువారం పల్లె ప్రగతి దినోత్సవంలో భాగంగా జిల్లాలో రఘునాధపాలెం మండలంలోని నూతన




## ముత్యాలగూడెంలో
# ఎం జరుగుతోంది..?

- పండుగ ఎవరిది..? పంచాయతీ ఎవరిది..?
- దాడి చేసిందేవ్వరు..?గాయాలైందేవ్వరికి..? కేసులేవ్వరిపై నమోదైయ్యాయి..?
- పూనుకున్న రాజకీయం.. పొంచిఉన్నప్రమాదం
- బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్‌గా మారిన సీను
- పరస్పర ప్రెస్ మీట్లతో నియోజకవర్గానికి పాకిన రాజకీయ సమరం
- అధికార పార్టీ బెదిరింపులు చేస్తున్నట్లు ఆరోపిస్తున్న గ్రామస్థులు
- పోలీసులు అర్ధరాత్రులు ఇండ్లలోకి వచ్చి మహిళలపై దురుచుప్రవర్తన చేస్తున్నారంటున్న బాధితులు
- భయపడుతున్న జనాలు అంటూ మీడియాలో ముమ్మర కథనాలు..
- తప్పుడు వార్తలంటున్న పోలీసులు, అధికార పార్టీ నాయకులు
- బెదిరింపులకు పాల్పడితే దేనికైనా సిద్ధంగా ఉన్నామంటున్న జనం
- ముత్యాలగూడెంలో ముదురుతున్న పంచాయతీ

05లో..

(కూసుమంచి-విజయం న్యూస్)

ఒక కుల పండుగ కాస్త.. ఘర్షణ పండుగగా మారింది.. కుల పండుగ కాస్త.. రాజకీయ పండుగ మారింది.. రాజీలేని రణరంగంగా మారింది.. గ్రామ పండుగ కాస్త కానిస్టెన్సీ పంచాయతీగా మారింది.. అది కాస్త పోలీసులకు, పొలిటికల్ కు చుట్టుకుంది.. పోలీసులు పై గ్రామస్థులు తీవ్రస్థాయిలో ఆరోపణలు చేస్తుంటే, పొలిటికల్ లీడర్లు పంచాయతీని పరమాంద శిష్యుల వలే పక్కదారి పట్టించి పైటింగ్ కు సిద్దమవుతున్నారు.. ఫలితంగా పల్లెటూరు ప్రజలు భయాందోళనలో బతుకుతున్నారు.. నిత్యం పోలీసుల బూట్ల చప్పుడ్లతో అర్ధరాత్రి అలజడులు మోగుతుంటే.. బిక్కుబిక్కుమంటూ ప్రజలు భయాందోళన చెందుతున్నారు..? రాజకీయాలకు రంగులు ఉండబోవేమో కానీ..ఆ రంగు మాయలో పడిన ఈ కుల దైవ పండుగ కుటుంబాల నడుమ చిచ్చుపెట్టే

- నష్టపరిహారంను బ్యాంక్ ఖాతాలో జమ చేసిన ప్రభుత్వం
- జిల్లా వ్యాప్తంగా 19,160 మంది రైతులకు రూ.23,632.17 ఎకరాలకు పంట నష్టపరిహారం
- రూ.23.63 కోట్లను బ్యాంక్ ఖాతాలో జమ చేసిన ప్రభుత్వం
- స్పష్టం చేసిన జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్



## నష్టపోయిన రైతులకు
# శుభవార్త




ఖమ్మం ప్రతినిది, జూన్ 15(విజయం న్యూస్): అకాల వర్షానికి నష్టపోయిన రైతులకు జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ శుభవార్త చెప్పారు.. ఇటీవలే కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన పంటలకు గాను ప్రభుత్వం నష్టపరిహారంను రైతుల ఖాతాలో జమ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సంవత్సరం మార్చి 17 నుండి 21 తేదీల మధ్య కురిసిన అకాల వర్షాలు, వడగండ్లతో జిల్లాలో యాసంగి సీజన్లో సాగు చేస్తున్న ప్రధాన పంటలైన మొక్కజొన్న, పెసర, నువ్వులు, ఇతర పంటలకు జరిగిన నష్టం మేరకు, పంట నష్ట పరిహారం రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమచేయబడినట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 19160 మంది రైతులకు సంబంధించి, 23632.17 ఎకరాల పంట నష్టం జరిగినట్లు తుది నివేదిక రూపొందించడం జరిగినట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు మార్చి 23న జిల్లాలో పర్యటించి, అకాల వర్షాలు, వడగండ్లతో దెబ్బతిన్న పంటలను పరిశీలించి, ఎకరాకు పదివేల రూపాయల నష్ట పరిహారం ప్రకటించారని, ఆ మేరకు దెబ్బతిన్న 23632.17 ఎకరాల పంట నష్టానికి

వివరాలు 02లో..

# విక్రమార్కుడికి 'విజయిభవ'

**జిల్లా వ్యాప్తంగా ఘనంగా భట్టి విక్రమార్క పుట్టినరోజు వేడుకలు**
**ఖమ్మంలో కేక్ కట్, పండ్లు పంపిణి చేసిన జిల్లా పార్టీ**
**ముదిగొండ మండలంలో రక్తదానం**
**అన్ని మండల కేంద్రాల్లో ఘనంగా పుట్టిన రోజు వేడుకలు**




**(ఖమ్మ ప్రతినిధి-విజయం న్యూస్)**

కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు, ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా మండుటెండల్లో పట్టువీడని విక్రమార్కుడిలా పాదయాత్ర చేస్తూ సీఎల్పీ నేత భట్టి విక్రమార్కకు విజయం చేకూరాలని ఆ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు విజయిభవ అంటూ సంబురాలు చేశారు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పుట్టిన రోజు వేడుకలను ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. ఖమ్మం నగరంలో జిల్లా, నగర, యువజన పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పుట్టిన రోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అన్ని గ్రామాల్లో, అన్ని మండలాల్లో కేక్ కటింగ్ లు చేయగా, అనాథశ్రమాల్లో, వృధా ఆశ్రమంలో పండ్లు, బ్రెడ్లు పంపిణి చేశారు. చాలా చోట్ల అన్నదానాలు చేయగా, ముదిగొండ మండలంలో రక్తదానాలు చేశారు.

### ఖమ్మం నగరంలో

యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్, సీనియర్ యూత్ కాంగ్రెస్ నాయకులు కిలారి అనీల్ అధ్యక్షతన స్థానిక ఎన్ఎస్పీ క్యాంప్ లో గల జీవన సంధ్య వృధా ఆశ్రమంలో పండ్లు, బ్రెడ్ పంపిని చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భట్టి విక్రమార్క ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని తెలుసుకునేందుకు అదిలాబాద్ జిల్లా పిప్రి గ్రామం నుండి ఖమ్మం జిల్లా వరకు పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేస్తూ వస్తున్నారు అని తెలిపారు. నేటి వరకు దాదాపుగా 11 వందల కిలోమీటర్ల నడిచారు అని అన్నారు... మండే ఎండలో, అకాల వర్షాలు కురుస్తున్న పాదయాత్రకు విరామం ఇవ్వకుండా గత 91 రోజులుగా ఎటువంటి వాహనం ఎక్కకుండా కేవలం టెంట్ లో ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ సాగుతున్న పాదయాత్ర ఒక చారిత్రక ఘట్టంగా నిలుస్తుంది అని అన్నారు... ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు యం.డి జావిద్, ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ ముజాహిదీన్ హుసేన్, కార్పొరేటర్స్ దుద్దుకూరి వెంకటేశ్వర్లు, చలకావత్ సైదులు, పల్లెబోయిన భారతి చంద్రం, పెంద్ర అంజయ్య, మద్ది వీరారెడ్డి, మాజీ కాన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరావు, యూత్ కాంగ్రెస్ నాయకులు కొండూరి హృదయ్ కిరణ్, నెల్లూరి ఉపేందర్, ఎస్డీ గౌస్, ముజాహిద్దీన్,మహామూద్, సోషల్ మీడియా చైర్మన్ ఆదర్స్ నాయుడు, షేక్ ఇబ్రహీం, చింతకాని మండల యూత్ అధ్యక్షులు నాగార్జున్,ఖమ్మం అసెంబ్లీ యూత్ నాయకులు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## – భట్టిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన రాయల



**(నేలకొండపల్లి-విజయం న్యూస్)**

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు ఆదేశానుసారం పాలేరు నియోజకవర్గ నేలకొండపల్లి పట్టణంలోని పొట్టి శ్రీరాములు సెంటర్ నందు పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సిఎల్పీ నేత మధిర నియోజకవర్గ శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. తోలుత మండల మహిళా అధ్యక్షురాలు కోరట్లగూడెం యంపిటిసి రేగురి వాసవి కేక్ కట్ చేసి,జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యస్.సి అధ్యక్షులు బొడ్డు బొందయ్య, పాలేరు నియోజకవర్గ ఓబీసీ సెల్ అధ్యక్షులు జెర్రిపోతుల సత్యనారాయణ, మండల నాయకులు దోసపాటీ శేఖర్,చిట్టా సైదారెడ్డి, యస్.సి సెల్ నాయకులు సూరేపల్లి రవి, మండల యస్.సీ. సెల్ అధ్యక్షులు జెల్లిపెల్లి నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ మాగం సైదులు,బెల్లం వాసు,మీసాల విజయ్, చిలకల లింగయ్య, బాబు,మార్తి నాగరాజు, లోకేష్, మార్తి కన్నయ్య, ఏలూరి శ్రీనివాసరావు, గండు జానయ్య, ఐఎన్టీయుసీ పట్టణ అధ్యక్షులు మామిడి క్రిష్ణా, రోషన్, లక్ష్మయ్య, యాతాకుల శ్రీనాథ్, బానోతు నరేష్, పగిడిమర్రి అజయ్, వంగూరి బాలాజీ, ధనవత్ హరి, గట్టిగుండ్ల విజయ్, కోలికపోంగు శశి, అశోక్, కుక్కల శ్రీను, సాయి యాదవ్, గట్టిగుండ్ల తిరుపతిరావు, రాఘవ, గోపి, కర్రి క్రిష్ణ,తేజ తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులకు శుభవార్త



**మొదటి పేజీ తరువాయి..**

రూ. 23 కోట్ల 63 లక్షల 24 వేల 250లు 19160 మంది రైతుల ఖాతాల్లో జమచేసినట్లు కలెక్టర్ అన్నారు. ముఖ్యమంత్రి పర్యటన అనంతరం వారి ఆదేశాల మేరకు జిల్లా వ్యవసాయ అధికారిచే జిల్లా వ్యాప్తంగా 21 మండలాల్లో జరిగిన పంట నష్టానికి సంబంధించి మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా పంట నష్ట వివరాలు సర్వే, సేకరణ చేపట్టడం జరిగిందన్నారు. జిల్లా పరిధిలో 129 మంది వ్యవసాయ విస్తరణ అధికారులు, 41 మంది వ్యవసాయ అధికారులు, 10 మంది సహాయ వ్యవసాయ సంచాలకులను బృందాలుగా ఏర్పాటుచేసి, మార్చి చివరి వారం నుండి ఏప్రిల్ మొదటి వారం వరకు క్షేత్ర స్థాయిలో ప్రతి చేనును పరిశీలించి, సమగ్రంగా పంట నష్టం అంచనా వేయడం జరిగిందన్నారు. సర్వే సమయంలో పంట సాగు చేస్తున్న రైతుకు సంబంధించి, పంట సర్వే నెంబర్, సాగు విస్తీర్ణం, నష్టపోయిన విస్తీర్ణం, ఫోన్ నెంబర్, ఆధార్ నెంబర్, బ్యాంకు ఖాతా తదితర వివరాలు నిర్ణీత ప్రామాణికం మేరకు సేకరించినట్లు ఆయన తెలిపారు. పంట నష్ట ఆర్థిక సహాయం పంట సాగు చేస్తున్న సాగుదారుకి (కౌలుదారు) అందేలా చర్యలు చేపట్టడం జరిగిందని కలెక్టర్ అన్నారు. క్షేత్ర స్థాయిలో సేకరించిన పూర్తి వివరాలు జిల్లా వ్యవసాయ శాఖచే యుద్ధ ప్రాతిపదికన ఆన్లైన్ చేయించినట్లు ఆయన తెలిపారు. అధికారులు సేకరించిన పంట సాగు వివరాలు రైతు బంధు పోర్టల్ లో నమోదు అయిన పంట సాగు వివరాలతో సరిపోల్చడం జరిగినట్లు ఆయన అన్నారు. సాగు/కౌలుదారుల బ్యాంకు ఖాతా వివరాలు జిల్లా పరిధిలో ఉన్నవి, లేనివి పరిశీలన చేసి, పూర్తిగా పంట నష్ట ఆర్థిక పరిహారం సాగు/కౌలుదారుల బ్యాంక్ ఖాతాలకు జమ అయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. పకడ్బందీ పరిశీలన పిదప యాక్సిస్ బ్యాంక్, ఖమ్మం బ్రాంచ్ ద్వారా పంట నష్ట పరిహారం నేరుగా ఎన్ఇఎఫ్ టి ఆన్లైన్ ట్రాన్స్ ఫర్ ద్వారా రైతుల ఖాతాలకు జమచేయడం జరిగిందని ఆయన అన్నారు. జిల్లాలో ఈ నెల 7 నుండి 14 వరకు 19160 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ. 23 కోట్ల 57 లక్షల 76 వేల 750 లు జమ చేయడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు.



# ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్‌కు వినతి

**డిమాండ్ల సాధన కోసం నడుం బిగించిన జిల్లా ఆర్యవైశ్య మహాసభ**

**ఖమ్మం, జూన్15(విజయం న్యూస్):** జిల్లా ఆర్యవైశ్య మహాసభ తమ న్యాయబద్ధమైన డిమాండ్ల సాధన కోసం నడుం బిగించింది. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ పిలుపు మేరకు ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వనమా వేణుగోపాల్ రావు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్‌ని గురువారం నూతన కలెక్టరేట్లో కలిసి వినతిపత్రం అందజేశారు. ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని గత అనేక ఏండ్లుగా దశలవారీగా ఆందోళనలు నిర్వహిస్తూ వస్తున్నామని, తమ న్యాయమైన డిమాండ్లను తక్షణమే అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం అందుకు ఆమోదముద్ర వేయాలని ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య





మహాసభ విజ్ఞప్తి చేసింది. దీనికి జిల్లా కలెక్టర్ స్పందిస్తూ వినతి పత్రం స్వీకరించి ముఖ్యమంత్రికి పంపుతానని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని చెప్పిన కలెక్టర్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వనమా వేణుగోపాలరావు, శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవ్యాలయం అధ్యక్షులు మేళ్లచెరువు వెంకటేశ్వరరావు, ఖమ్మం పట్టణ వర్తకసంఘం అధ్యక్షులు చిన్ని కృష్ణారావు, వైరా రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, జిల్లా మహాసభ ఆర్గనైజేషన్ సెక్రటరీ చారుగుండ్ల వెంకట లక్ష్మీనరసింహారావు, ఉపాధ్యక్షులు వనమా కిరణ్ కుమార్, వెంపటి జగదీష్, అధికార ప్రతినిధి కుంచం కృష్ణారావు, విన్నమూరి వెంకట సుబ్బారావు, సముద్రాల వెంకటరమణ, పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గోళ్ళ రాధాకృష్ణ, యువత అధ్యక్షులు కొణతం లక్ష్మీనారాయణ, కొంకిమళ్ళ మృత్యుంజయ రావు, చల్ల కిరణ్ కుమార్, గుమ్మడవెల్లి శ్రీనివాసరావు, బూర్లె పుల్లారావు, రాయపూడి జనార్ధన్ గుప్తా, రాయపూడి జయరాం, రాయపూడి రవి, పోలా హరినాథ్, సముద్రాల సందీప్, వూటూరి లక్ష్మీనరసింహారావు, కూరా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల స్థలాలు కోసం 19న జరిగే ధర్నాను జయప్రదం చేయండి

**- విలేకర్ల సమావేశంలో నున్నా నాగేశ్వరరావు**

(ఖమ్మం-విజయం న్యూస్)

ఖమ్మం నియోజకవర్గంలో అర్హత కలిగిన వారికి వెంటనే ఇంటి స్థలాలు ఇవ్వాలని, ఖాళీ స్థలం వుండి ఇల్లు కట్టుకొనే వారికి ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 19 సోమవారం నాడు ఖమ్మం అర్బన్ తహసీల్దార్ ఆఫీస్ వద్ద జరగబోయే ధర్నాను జయప్రదం చేయాలని సీపీఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు . గురువారం సుందరయ్య భవనంలో జరిగిన పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గత తొమ్మిదిన్నర సంవత్సరాల్లో కేవలం రెండు వేల ఒక వంద డబుల్ బెడ్ రూం ఇళ్లు మాత్రమే





లబ్దిదారులకు అందించారు అని, ఇంకా అర్హత కలిగిన వారు ఖమ్మం నియోజక వర్గంలో వేలాది మంది పేదలు వున్నారని తెలిపారు. పలు సందర్భాల్లో పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఇండ్ల స్థలాలు కోసం పోరాటాలు చేశామని గుర్తు చేశారు. ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో అర్హత కలిగిన వారికి ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే సొంత స్థలం కలిగిన వారికి 3 లక్షలు ఇస్తామని ఇచ్చిన హామీ పెండింగ్ లో వుంది అని, గృహ నిర్మాణం రోజు రోజుకూ పెరుగుతున్న తరుణంలో ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంటి స్థలాలు, డబుల్ బెడ్ ఇళు ్ల సమస్యలపై సోమవారం జరిగే ధర్నాలో పేదలు పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు నర్రా రమేష్, మచ్చా సూర్యం, భుక్యా ఉపేంద్ర, %ఎష్ట్ర% భద్రం, నకరేకంటి కుమారి, శెట్టి రవీంద్ర, పామర్తి వాసు , మల్లికార్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మున్నేరులో సరదా సరదాగా

## ఈత కొట్టి సేదతీరిన ఎమ్మెల్యే కందాళ...

**(ఖమ్మంరూరల్-విజయంన్యూస్)**

ఒక వైపు మండిపోతున్న ఎండలు.. మరో వైపు ఉక్కపోత.. ఈ క్రమంలో ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించిన పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సరదా,సరదాగా గడిపారు. ఖమ్మం రూరల్ మండలం రాజీవ్ గృహకల్ప నందు మున్నేరులో నీటిని చూసిన పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సరదాగా కాసేపు ఈతకొట్టాలని భావించారు. నాయకులతో కలిసి మున్నేరులోకి వెళ్లిన ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సరదాగా కాసేపు అలాగా ఈత కొట్టి సందడి చేశారు. ఈత కొట్టిన సమయంలో చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పక్కనే ఉన్న నాయకులకు చిన్ననాటి జ్ఞాపకాలను చెప్పారు. గంట పాటు మున్నేరులో



ఈతకొట్టిన పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఎండల సమయంలో నీటిలో ఈత కొట్టడం వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయన్నారు.







# విత్తన దుకాణాలపై టాస్క్ ఫోర్స్ తనిఖీ

**ఏన్కూరు జూన్ 15 (విజయం న్యూస్)**

విత్తన దుకాణాలపై గురువారం ఖమ్మం టాస్క్ ఫోర్స్ తనిఖీ చేశారు.ఏన్కూరు లో విత్తన దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విత్తన ప్యాకెట్లను, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ ఏసిపి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాల్లో రాత్రిపూట తిరిగి అమ్మే వారి మాయ మాటలు నమ్మవద్దని రైతులకు సూచించారు.లూజు విత్తనాలు, లైసెన్సు లేని డీలర్ల వద్ద కొనుగోలు చేయవద్దని తెలిపారు. అధికృత డీలర్ల వద్దనే కొనుగోలు చేసి, బిల్లులను పంట పూర్తయ్యేంతవరకు జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని కోరారు. నకిలీ విత్తనాల సమాచారాన్ని పోలీసులకు, వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి ఏ నరసింహారావు, ఏఎస్ఐ రామారావు, హెడ్ కానిస్టేబుల్స్ ఘని పాషా, ఖాసీం అలీ, సిబ్బంది వెంకట్, శ్రీను పాల్గొన్నారు.

# డీసీసీ అధ్యక్షుడ్ని కలిసిన కూసుమంచి మండల నేతలు

## డీసీసీ అధ్యక్షుడ్ని సన్మానించిన కిసాన్ మండల కమిటీ

**కూసుమంచి, జూన్ 15(విజయంన్యూస్):**

ఖమ్మం డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్‌ని కూసుమంచి మండల కిసాన్ కాంగ్రెస్ నూతన కమిటీ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం మర్యాద



పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. కూసుమంచి మండల కిసాన్ కాంగ్రెస్ నూతన కమిటీ మండల అధ్యక్షుడిగా బాదావత్ నరేష్, ఉపాధ్యక్షుడు బుస్సా మాదవ్ రెడ్డి, ప్రధానకార్యదర్శి లచ్చు నాయక్ ను నియమించినందుకు వారు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్‌ను ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు మాట్లాడుతూ నూతన కమిటీకి అభినందనలు తెలిపారు. కిసాన్ కాంగ్రెస్ పార్టీ తరుపున అత్యవసరంగా గ్రామకమిటీలను నియమించాలని, పూర్తి స్థాయి మండల కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు.అలాగే పార్టీ బలోపేతం కోసం గ్రామ స్థాయిలో కార్యకర్తలను, నాయకులను కలిసి ప్రభుత్వ వ్యతిరేక విధానాల గురించి వివరించాలని సూచించారు. రైతుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించాలని, రైతుల సమస్యలపై పోరాటం చేయాలని, ఆ సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మొక్కా శేఖర్ గౌడ్, సీనియర్ నాయకులు పెంద్ర అంజయ్య, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పుచ్చకాయల వీరభద్రం, మైనార్టీ సెల్ అధ్యక్షుడు హుస్సేన్, మాజీ సర్పంచ్ మద్ది వీరారెడ్డి తదితరులు హాజరైయ్యారు.

# సూర్యతండా పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

## అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసి పరిశీలించిన కలెక్టర్

**ఖమ్మం, జూన్ 15(విజయం న్యూస్):**

విద్యా ప్రమాణాల పెంపుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్ రఘునాథపాలెం మండలం సూర్యాతండా ప్రాథమిక పాఠశాల,



అంగన్వాడీ కేంద్రాల ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంత మంది పిల్లలు ఉన్నది, పిల్లలకు యూనిఫాం, పుస్తకాల పంపిణీ జరిగింది అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు బేసిక్స్ చెప్పాలని, చదువుపై శ్రద్ధ కలిగేలా చూడాలని అన్నారు. పాఠశాలలో నమోదులు పెంచాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రంలో గ్రుడ్లు, సరుకులు పరిశీలించారు. మంచి సన్న బియ్యం వస్తున్నది అడిగి తెలుసుకున్నారు. సరుకులు పూర్తిగా అయిపోయే వరకు చూడక, ముందస్తుగా తెచ్చుకోవాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయురాలు, అంగన్వాడీ టీచర్ తదితరులు ఉన్నారు.

# కలెక్టరేట్‌లో పలు కార్యాలయాలను పరిశీలించిన కలెక్టర్

**ఖమ్మం, జూన్ 15(విజయం న్యూస్):** ఫైళ్ల నిర్వహణ ఈ-ఆఫీస్ ద్వారా చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్ ఐడిఓసి లోని వివిధ కార్యాలయాలు పరిశీలించి, సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, ఆరోగ్యశ్రీ, రోడ్లు భవనాల శాఖ, వ్యవసాయ శాఖ, కలెక్టరేట్, ముఖ్య ప్రణాళిక అధికారి, జిల్లా ఉపాధికల్పనాధికారి, జిల్లా టూరిజం అధికారి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, సెర్ప్ కార్యాలయాలను ఆయన తనిఖీ చేశారు. కార్యాలయ సిబ్బంది వివరాలు, ఎవరు ఏ ఏ విభాగాల విధులు



నిర్వర్తించేది అడిగి తెలుసుకున్నారు. పాత ఫైళ్లను నిబంధనల మేరకు ఖండనము చేయాలని, అవసరం లేని ఫైళ్లను తొలగించాలని అన్నారు. పాత ఫైళ్లతో డస్ట్ ఏర్పడి, ఆరోగ్య సమస్యలు వస్తాయని, అనవసరంగా భద్రపర్చడంతో నిల్వ సమస్యలు వస్తాయని అన్నారు. రన్నింగ్ ఫైళ్లు, నిబంధనల మేరకు భద్రపర్చాల్సిన ఫైళ్లు మాత్రమే ఉండాలని కలెక్టర్ అన్నారు. కలెక్టరేట్ విభాగం, ఎన్నికల విభాగాల్లో ఇంటర్నెట్, పవర్ పాయింట్ల సమస్యలు పరిష్కరించినట్లు, ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కార్యాలయం లోపల మంచి వాతావరణం ఉండాలని, పరిశుభ్రతను పాటించాలని ఆయన తెలిపారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయ నిర్మల, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# పాఠశాలలకు సెలవులు ప్రకటించాలి..కొవ్వూరి

**ఏన్కూరు జూన్ 15 (విజయం న్యూస్)** ఎండలు విపరీతంగా ఉండడంవలన పాఠశాలలకు సెలవులు ప్రకటించాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొవ్వూరి నాగేశ్వరావు డిమాండ్ చేశారు..బుధవారం ఆయన ఏనుకూరులో విలేకరులతో మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభించి మూడు రోజులైనా ఎండలు భగబగ మండుతున్నాయని విద్యార్థులు ఉపాధ్యాయులు అస్వస్థతకు గురవుతున్నారని



ఆయన అన్నారు..ప్రతి సంవత్సరం జూన్ నెలలో వర్షాలు పడి వాతావరణం చల్లబడేదని ఈ సంవత్సరం ఇంతవరకు వర్షలు కురవకపోవడంతో పెద్దలే బయట తిరిగే పరిస్థితి లేదని అలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం పాఠశాలలు తెరిచి విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తోందిని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వాతావరణం చల్లబడిన తర్వాత పాఠశాలలు పునః ప్రారంభించాలని అప్పటివరకూ పాఠశాలలకు సెలవులు ప్రకటించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు నల్లబోతుల రమేష్ ప్రధాన కార్యదర్శి లు రాందాస్ శశికిరన్ తదితరులు పాల్గొన్నారు.

# జల్ది కృష్ణయ్యకు అపూర్వ ఘన నివాళి

**తల్లాడ జూన్ 15 (విజయం న్యూస్):** తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మరణించిన పంచాయతీ వార్డు సభ్యులు కీర్తిశేషులు జల్ది కృష్ణయ్య దిశకర్మను గురువారం పాత మెట్టపల్లి గ్రామంలో కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బలపరిచిన సత్తుపల్లి నియోజకవర్గ



అభ్యర్థి కొండూరి సుధాకర్ మాజీ డిసిసిబి చైర్మన్ విజయబాబు హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాగంటి కృష్ణయ్య, ఉపసర్పంచ్ గుత్తికొండ అన్నమ్మ,వార్డు సభ్యులు, పోట్రు శ్రీనివాసరావు, ఏముకపాటి అప్పారావు, శీలం శ్రీనివాసరెడ్డి, నారపోగు వెంకటేశ్వర్లు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, వెల్లి నరసింహారావు, లచ్చిరెడ్డి ,మాగంటి శ్రీను ,మాగంటి వెంకటేశ్వర్లు ,మోదుగు బలరాం, బసవరావు, బాజీ ,పిచ్చయ్య, మోహన్ రావు , యాలాద్రి, కొండ దర్గయ్య ,మాగంటి నాగరాజు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలు

**సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శికూనంనేని సాంబశివరావు**

**ఏన్కూరు. జూన్ 15(విజయం న్యూస్)** ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగుతుందని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం ఏన్కూరులో పార్టీ కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాటానికి ఎల్లప్పుడూ కమ్యూనిస్టు పార్టీ ముందుంటుందన్నారు. దేశంలో నరేంద్రమోదీ అనుసరిస్తున్న కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా,పేద ప్రజలు, రైతులు, కార్మికులను సంఘటితం చేసి సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున పోరాటాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతున్న బిజెపి ని ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. ప్రజాస్వామ్య,లౌకిక,రాజ్యాంగ పరిరక్షణ కోసం కమ్యూనిస్టు పార్టీ ఎప్పుడు పోరాటం చేస్తూనే ఉంటుందన్నారు. అందుకు కమ్యూనిస్టు కార్యాలయాలు ఒక ఉద్యమ దేవాలయాలుగా ప్రజలకు ఉపయోగ పడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ



జాతీయ సమితి సభ్యులు భాగం హేమంత్ రావు,ని యోజకవర్గ కార్యదర్శి ఎర్ర బాబు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్, ఏన్కూర్ మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్, జిల్లా సమితి సభ్యులు అమరనేని వీరభద్రం, తెప్పల సత్యం, సీనియర్ నాయకులు మేడ భూసయ్య, నాయకులు తాళ్లూరి చలపతిరావు, కోటేశ్వరరావు, నాగేశ్వరావు, రాంబాబు, నర్సయ్య, రమేష్, రమణయ్య, శ్రీరాములు, బసవయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఏన్కూరులో ఘనంగా భట్టి జన్మదిన వేడుకలు

**ఏన్కూరు. జూన్ 15 (విజయం న్యూస్)** సీఎల్పీ నేత మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను ఆ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఏన్కూరు లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన సెంటర్లో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. మండల కోఆర్డినేటర్ గుగులోత్ సర్దార్ బాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గుగులోత్ సర్దార్ బాబు, ఎంపీటీసీ లచ్చిరాం నాయక్, వైస్ ఎంపీపీ పాశం శ్రీనివాసరావు, నాయకులు సాయి రోహిత్, పంతగాని నరేష్,వినోద్ కుమార్,సురేష్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# కూసుమంచిలో ఘనంగా భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు

**10 కేజీల కేక్ కట్ చేసిన పార్టీ నాయకులు**

**కూసుమంచి, జూన్ 15 (విజయం న్యూస్):** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ శాసనసభాపక్ష నాయకుడు మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను కూసుమంచి రాజీవ్ చౌక్ లోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య ఆధ్వర్యంలో 10 కేజీల కేక్‌ను మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ చేసి స్థానిక చిరు వ్యాపారులకు, ప్రయాణికులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. టపాసులు కాల్చి స్వీట్లు పంపిణి



చేశారు. అనంతరం ఖమ్మంలోని అనాథాశ్రమంలో పండ్లు, బ్రెడ్స్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడిగా ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తున్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, మండుటెండను సైతం లెక్క చేయకుండా ప్రజా జీవితంలో 1000 కిలోమీటర్ల పాటు 100 రోజుల నుంచి విరామం లేని పాదయాత్రను కొనసాగిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీని





ప్రభుత్వంలోకి తీసుకొచ్చేందుకు ఆయన చేస్తున్న సేవను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ మండల అధ్యక్ష కార్యదర్శులు బాధవత్ నరేష్,బుస్సా మాధవ రెడ్డి, గుగులోత్ లచ్చు ఎన్.ఎస్.యు.ఐ జిల్లా కార్యదర్శి బానోత్ హరినాద్, జర్పుల నాగేశ్వరరావు, బెజవాడ శ్రీను, లోకా నాయక్, గుడెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలగూడెంలో ఏం జరుగుతోంది..?

**మొదటి పేజీ తరువాయి..**

**పరిస్థితికి చేరింది..అన్న ఫిర్యాదు..తమ్ముడు జైలుకు పోయిన పరిస్థితి దాపరించింది..అసలు ముత్యాలగూడెంలో ఏం జరుగుతోంది.. ఎందుకు ఇంత రాదాంతం..చిన్న పండుగను చిలికిచిలికి గాలివానలా చేసిందెవ్వరు..?పల్లె ప్రజలను భయపెడుతున్నదెవ్వరు..? పూర్తి వివరాల్లోకి వెళ్తే..**

ఖమ్మం జిల్లా, కూసుమంచి మండలంలోని ముత్యాలగూడెం గ్రామంలో గౌడ కులస్తులు తమ కుల దైవమైన కంఠమహేశ్వరస్వామి దేవాలయ నిర్మాణం కార్యక్రమం జరుగుతోంది.. ఈ క్రమంలో గౌడ కులానికి చెందిన సర్పంచ్ బొల్లికొండ శ్రీనివాస్, ఎంపీటీసీ భర్త ఉడుగు వెంకటేశ్వర్లు నడుమ అభిప్రాయబేదాలు వచ్చాయి. కులస్తుల మధ్య జరగాల్సిన ఈ కార్యక్రమంలో ఇతర కులస్తులు, ఇతర గ్రామాల హస్తం పడింది.. దీంతో ఇద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే స్థాయిలో అభిప్రాయబేదాలు వచ్చాయి.. గొడవ షూరు అయ్యింది.. దీంతో రెండు వర్గాలుగా విడిపోయిన గౌడ కులస్తులు రెండు పార్టీలుగా విడిపోయారు.. ఒక గ్రామంలో రెండు కాటమయ్య ఆలయాల నిర్మాణానికి పూనుకున్నారు. శంకుస్థాపనలు, నిర్మాణ పనులు అంతా పూర్తైయ్యాయి.. అప్పటికే టెన్షన్ వాతావరణం నేలకొన్న తరుణంలో కూసుమంచి పోలీసులు కొంత జాగ్రత్త చర్యలు తీసుకుంటూనే ఉన్నారు. కానీ జరగాల్సిన నష్టం జరిగిపోయింది. రెండు దేవాలయాల ప్రారంభం ఒకే రోజు రావడంతో ముత్యాలగూడెంలో ఘర్షణ వాతావరణం నివ్వురుగప్పిన నిప్పుగా మారింది. దీంతో కొంత మంది నాయకులు పోలీసులకు సమాచారం అందించారు. ముత్యాలగూడెంలో గొడవలు అయ్యే అవకాశం ఉందని తెల్చి చెప్పారు. ఈ క్రమంలో పోలీసులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటే కొంత గొడవ వాతావరణం తగ్గేదేమో..? కానీ పోలీసులు ఈ స్థాయిలో గొడవ జరుగుతుందని ఊహించకపోవడంతో తప్పులో కాలేసినట్లైంది. ఆలయ ప్రారంభం అనంతరం బోనాల జాతర కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నుంచి రాయల నాగేశ్వరరావు హాజరు కాగా పూజలు చేసుకుని తిరిగి వెళ్లిపోయారు. కానీ బీఆర్ఎస్ పార్టీ నుంచి పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ తాతామధు, జడ్పీటీసీ, ఎంపీపీ, ముఖ్యనాయకులు భారీ ర్యాలీగా ప్రచారరథాలతో గ్రామంలోకి వచ్చారు. అప్పటికే సర్పంచ్ ఆధ్వర్యంలో జరిగే బోనాల జాతర ర్యాలీకి, బీఆర్ఎస్ పార్టీ ర్యాలీ ఒక్కసారిగా ఎదురైదురుగా కలుసుకున్నారు. దీంతో పరస్పర వాధనలు, నినాదాలు చేయడంతో చిన్న పంచాయతీ కాస్త పెద్ద పంచాయతీగా మారింది. ఏవరో ఒక వ్యక్తి కారుపైపై రాయి విసరడంతో ఎమ్మెల్యే కందాళ కన్వాయ్ లోని ఓ కారు అద్దాలు పగిలాయి. దీంతో ముత్యాలగూడెంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ గా మారిపోయింది. ఒకరిపై ఒకరు దూసుకొస్తున్న తరుణంలో పోలీసులు అప్రమత్తమై అందర్ని దూరంగా పంపించారు. గొడవ తగ్గిందనుకున్నారు..కానీ

## అర్ధరాత్రి హైడ్రామ

అర్ధరాత్రి సమయంలో ఖమ్మం రూరల్ ఏసీపీ బస్వారెడ్డి, సీఐ జితేందర్ రెడ్డి, ఎస్ఐ రమేష్ తో పాటు సిబ్బంది కలిసి ముత్యాలగూడెంలో పర్యటించి కాంగ్రెస్ పార్టీ నాయకుడు మంకెన వాసును అరెస్టు చేసే ప్రయత్నం చేశారు. దీంతో ఆయన మొండికేయడంతో ఏసీపీ, వాసు ఇద్దరు పరస్పరం గుంజుకోవడం వల్ల కిందపడిపోయారు. దీంతో వాసుకు చెయ్యి విరింది. దీంతో అసలు గొడవ షూరు అయ్యింది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరు పెద్ద సంఖ్యలో వాసు ఇంటికి చేరుకుని అరెస్టు చేయకుండా అడ్డుకున్నారు. అనంతరం ఉదయం మంకెన వాసు తన వీడియో క్లిప్పింగ్ లను గ్రూపులలోకి పంపించడంతో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గప్రసాద్, పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు, మండల పార్టీ నాయకులు దైర్యం చెప్పేందుకు వెళ్లారు. అక్కడే విలేకర్ల సమావేశం నిర్వహించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో మండిపడటంతో రియాక్ట్ అయిన కాంగ్రెస్ నాయకులు వారు తీవ్రస్థాయిలో ద్వజమెత్తారు. అంతా అయిపోయిందనుకుంటున్న సమయంలో పోలీసులు కొత్త పంచాయతీకి తెరలేపారు.

## 11 మందిపై కేసులు నమోదు

ఎమ్మెల్యే కాన్వాయ్ పై దాడి చేసిన విషయంలో 11 మంది కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలపై పోలీసులు కేసులు నమోదు చేశారు. వారిపై పోలీసులు విధుల పట్ల అడ్డం వచ్చిన కేసులతో పాటు హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. అయితే ఎవరిపై అయితే కేసులు నమోదైయ్యాయో వారందర్ని అదుపులోకి తీసుకునేందుకు ముత్యాలగూడెంలో జల్లెడ పట్టే ప్రయత్నం చేశారు. కానీ అప్పటికే అప్రమత్తమైన వారు ముత్యాలగూడెం నుంచి పరారైయ్యారు. వారి కోసం పోలీసులు తీవ్రంగా ప్రయత్నం చేస్తూ అర్ధరాత్రి ఇండ్లలో దూరి మహిళలను బెదిరిస్తున్నట్లు గ్రామస్థులు చెబుతున్నారు. పోలీసులు మఫ్టిలో వచ్చి మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని, పోలీసులు సెల్ పోన్లను తీసుకుంటున్నారని, ఇవ్వకపోతే బెదరిస్తున్నారని, మాట్లాడితే కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపించారు. ఒకానోక దశలో ముత్యాలగూడెం మహిళలు పోలీసులను ఒక ఆట అడేసుకున్నట్లే కనిపిస్తుంది. ఆ స్థాయిలో తీవ్రంగా ఆరోపణలు చేశారు. చిన్న పిల్లలను సైతం బెదిరింపులకు గురి చేస్తున్నారని, ఏం చేసుకుంటారో చేసుకోండి అంటూ మేము మొండిగా, దైర్యంగా వాళ్ల కోసం ఎదురుచూస్తూ ఉండిపోతున్నామని తెలిపారు.

## పండుగ ఎవరిది..? పంచాయతీ ఎవరిది..?

ముత్యాలగూడెం గ్రామంలో జరుగుతున్న పరిస్థితులను చూస్తే జిల్లా ప్రజలు, మీడియావారు అశ్చర్యపోతున్నారు. ఇంత చిన్న పంచాయతీ కాస్తా ఎందుకు ఇంత రచ్చగా మారిందనేది ఎవరికి అర్థంకావడం లేదు. ఇందులో ఓవర్ యాక్షన్ చేసింది పోలీసులా..? పార్టీ నాయకులా..? ప్రజలా..? ఎందుకు ఇంత దూరం తీసుకోచ్చారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వారి ప్రశ్నలకు సమాధానం లేకపోయింది. ఒక కుల పండుగలో ఇతర కుల నాయకులు పూసుకోవడం, వారి మద్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేయడంతోనే ఈ పంచాయతీ ఇంత ముదురడానికి ప్రధాన కారణమని అంటున్నారు. రెండు వర్గాల పక్కన కొందరు సీనియర్ నాయకులు చేరడం, సలహాలు ఇవ్వడంతో ఈ పంచాయతీకి ఆజ్యం పోసిందని పలువురు చెబుతున్నారు. గొటితో పోయేదాని గొడ్డలిదాక తీసుకొచ్చిన విషయంలో ఏసీపీ పాత్ర ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఏసీపీ సార్ అక్కడికి రావడం వల్లనే ఈ పంచాయతీ షూరు అయ్యింది. అందుకే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏసీపీ పై ప్రైవేట్ కేసు వేసినట్లుగా తెలుస్తుంది. ఎది ఏమైనప్పటికి ముత్యాలగూడెంలో సాధాహరణ పరిస్థితులు తీసుకరావడం మంచిదని పలువురు గ్రామస్తులు చెబుతున్నారు. పోలీసులు కూడా మారాలని కోరుతున్నారు. మరీ పోలీసులు, అధికార పార్టీ నాయకులు మారతారా..? ముత్యాలగూడెం గ్రామంలో పంచాయతీ సద్దుమనిగేనా..? వేచి చూడాల్సిందే..?

# కార్మికులే పల్లె ప్రగతికి రథచక్రాలు



**మొదటి పేజీ తరువాయి..**

గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సూర్య తండా, పుటాని తండా, కొర్లబొడు తండా, బధ్యా తండా, జింకలతండా, హర్య తండా గ్రామాల్లో మంజూరైన గ్రామ పంచాయతీ భవనాలు ఒక్కో భవనం రూ. 20 లక్షల మొత్తంతో నిర్మించనున్న ఆయా నిర్మాణ పనులకు గురువారం మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో అభివృద్ధి జరుగుతుందన్నారు. కేవలం ఎనిమిదేండ్లలోనే ఎంతో పురోగతి సాధించామన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడంతోపాటు కాల్వలకు మరమ్మతులు, చెరువుల పూడికలు చేయడంతో గ్రామాల్లో పుష్కలంగా త్రాగు, సాగు నీరందుతుందని, వలసలు వెళ్లిన వారు స్వగ్రామాలకు వచ్చి పని చేసుకుంటున్నారన్నారు. గ్రామాలాభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తున్నదని ఆయన తెలిపారు. రఘునాథపాలెం మండలంలో 17 గ్రామ పంచాయతీలు ఉండగా, మండలంలోని 20 తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసుకున్నట్లు, ఇప్పుడు మొత్తం 37 గ్రామ పంచాయితీలు ఉన్నట్లు ఆయన వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం తాండాలను గ్రామ పంచాయితీలు మార్చి, గిరిజనుల తండాలకు గిరిజనులనే పాలకులుగా చేసిందన్నారు. తాండాలు, గూడెంలలో అవసరమైన మౌలిక సదుపాయాలు విద్యుత్తు, రోడ్లు, పాఠశాలలు, డ్రైనేజీలు, మిషన్ భగీరథ ద్వారా తాగునీరు తదితర అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. తెలంగాణలో మాదిరిగా రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ విధానం ఎక్కడా లేదన్నారు. లో-ఓల్టేజీ సమస్యలు అధిగమించేందుకు రెండు, మూడు గ్రామాలకు కలిపి ఒక సబ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, మండలంలో 20 గ్రామ పంచాయతీలకు భవనాలు మంజూరు కాగా, గురువారం 7 గ్రామ పంచాయతీ భవనాలకు శంఖుస్థాపన చేసుకున్నట్లు, మిగతా వాటికి ఈ నెల 17న చేపట్టే గిరిజనోత్సవం నాడు శంఖుస్థాపనలు చేయనున్నట్లుఆయన అన్నారు. ఈ రోజు మారుమూల తాండాల్లో రోడ్లు అద్దాల్లా మెరుస్తున్నాయని, అన్ని చోట్ల అంతర్గత సిసి రోడ్లు నిర్మించుకున్నామని ఆయన తెలిపారు.



పొలాలకు మట్టి రోడ్లతో దారులు నిర్మించుకున్నట్లు ఆయన అన్నారు. తహసీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ భవనాలు నిర్మించుకొని ప్రారంభించుకున్నట్లు, అన్ని కార్యాలయాలు మండలంలోని ఉన్నట్లు ఆయన అన్నారు. ప్రతి గ్రామంలో ట్రాక్టర్, ట్యాంకర్, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠదామాలు, సెగ్రిగేషన్ షెడ్లు, పట్టణంలో ఉన్న అన్ని సౌకర్యాలు గ్రామాలలో ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాల సర్పంచ్, ప్రజాప్రతినిధులను సన్మానించారు. గ్రామాల పారిశుధ్యంలో కీలక భూమిక పోషిస్తున్న పారిశుధ్య కార్మికులను ఉత్తమ సేవా సర్టిఫికేట్ తోపాటు శాలువా కప్పి సత్కరించారు. అనంతరం దుస్తులు అందజేసి సఫాయి అన్న నీకు సలాం అన్న అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఐటిడిఎ పీవో గౌతమ్ పోట్రూ, డీఆర్డీఓ విద్యా చందన, డిపివో అప్పారావు, పీఆర్ ఇఇ కెవికె. శ్రీనివాస్, డిసిఓ విజయ కుమారి, ఐటిడిఎ ఇఇ తానాజీ, డిఇ రాజు, ఎంపిడిఓ రామకృష్ణ, తహసీల్దార్ నర్సింహారావు, ఎంపిపి గౌరీ, జెడ్పిటిసి ప్రియాంక, సర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు మరో జాతీయ అవార్డు

- దేశంలో ఉత్తమ గ్రామ పంచాయతీగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జగన్నాధపురం
- ఈ నెల 17న ఢిల్లీలో ప్రదానం చేయనున్న ఉపరాష్ట్రపతి.
- కొత్తగూడెం జిల్లాకు మారో అవార్డ్ దక్కడం హర్షం వ్యక్తం చేసిన మంత్రి పువ్వాడ
- సీఎం కెసిఆర్ కి కృతజ్ఞతలు, ధన్యవాదాలు.. అవార్డు పొందిన జగన్నాథపురం గ్రామ పంచాయతీకి, కలెక్టర్, సిబ్బందికి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపిన మంత్రి పువ్వాడ

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

తెలంగాణకు మరో జాతీయ మంచినీటి వనరుల విభాగంలో అవార్డు లభించింది. దేశంలో ఉత్తమ గ్రామ పంచాయతీగా రాష్ట్రంలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జగన్నాధపురం గ్రామం నిలిచింది. ఈ నెల 17న ఢిల్లీలో ఉపరాష్ట్రపతి జగదీప్ ధంఖర్ ప్రదానం చేయనున్నారు. కాగా, మరోసారి మన తెలంగాణ గ్రామం జాతీయ స్థాయిలో ఉత్తమంగా నిలవడం పట్ల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ 11 కేటగిరీలలో 41 మంది విజేతలను ప్రకటించగా ఇందులో ఉత్తమ రాష్ట్రంగా మధ్యప్రదేశ్‌కు, ఉత్తమ జిల్లాగా ఒడిశాలోని గంజాం జిల్లాకు, ఉత్తమ గ్రామ పంచాయతీగా తెలంగాణ రాష్ట్రంలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జగన్నాధపురం గ్రామ పంచాయతీకి దక్కాయి. ఈ నెల 17 ఢిల్లీలో గల విజ్ఞాన్ భవన్‌లోని ప్లీనరీ హాల్‌లో



నిర్వహించే కార్యక్రమంలో అవార్డులు అందచేస్తారు. అవార్డు విజేతలకు ప్రశంసా పత్రం మరియు ట్రోఫీతో పాటు నగదు బహుమతులు అందజేయనున్నారు. జలవనరులు, నదుల అభివృద్ధి మరియు గంగా పునరుజ్జీవన శాఖ అధ్వర్యంలో 2018 నుండి ఈ జల, నీటి వనరుల నిర్వహణ అవార్డులను అందజేస్తున్నారు. ఇవి వరసగా 4వ జాతీయ జల అవార్డులు. 'జల్ సమృద్ధ్ భారత్' లేదా 'జల సంపన్న భారత్' అనే ప్రభుత్వ దార్శనికతను సాకారం చేసేందుకు దేశవ్యాప్తంగా కొనసాగుతున్న డ్రైవ్‌లో భాగంగా, జాతీయ నీటి అవార్డులు వివిధ వ్యక్తులు మరియు సంస్థలు చేసిన మంచి పని మరియు ప్రయత్నాలను ప్రోత్సహించడంపై దృష్టి సారిస్తాయి. ఇది నీటి ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి మరియు ఉత్తమ నీటి వినియోగ పద్ధతులను అవలంబించేలా వారిని ప్రేరేపించడానికి ప్రయత్నిస్తుంది. ఈ కార్యక్రమం ప్రజలందరికీ మరియు సంస్థలకు బలమైన భాగస్వామ్యాన్ని ఏర్పరచుకోవడానికి మరియు నీటి వనరుల సంరక్షణ మరియు నిర్వహణ కార్యకలాపాలలో ప్రజల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి అవకాశాన్ని అందిస్తుంది. సీఎం కెసిఆర్ దార్శనికత వల్ల రూపొందించి, అమలు చేస్తున్న పల్లె ప్రగతి, ప్రగతి ఫలాలు దేశంలో ఈ విధంగా ప్రతిఫలిస్తున్నాయి. అవార్డు ప్రటకించిన కేంద్రానికి, ఈ అవార్డులు రావడానికి ప్రేరణ, కారకులైన సీఎం కెసిఆర్ కి మంత్రి పువ్వాడ కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యమంత్రి కేసీఅర్ సూచనలను తుచాతప్పకుండా అమలు చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్ కు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ఆయా అవార్డు పొందిన జగన్నాథపురం గ్రామ పంచాయతీకి, పాలకవర్గం, సిబ్బంది, అధికారులకు మంత్రి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

## కేసీఆర్ పాలనలో అభివృద్ధి పథంలో

# తెలంగాణ పల్లెలు

- నాడు గుక్కెడు నీళ్లు లేవు.. నేడు జలకళలాడుతున్నయ్
- నాడు గంట కరెంట్ లేదు.. నేడు కరెంటే పోవడం లేదు
- ఇదే ప్రజా సంక్షేమ పాలనంటే
- ఎమ్మెల్యే రాములు నాయక్, ఎమ్మెల్సీ తాతామధు
- వైరాలో ఘనంగా పల్లెప్రగతి దినోత్సవం




(వైరా/ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

కేసీఆర్ పాలనలో అభివృద్ధి పథంలో తెలంగాణ పల్లెలు ఉన్నాయని, ఏ పల్లెను చూసిన అభివృద్ధి పథంలో దూసుకపోతున్నాయని వైరా ఎమ్మెల్యే రాములు నాయక్, ఎమ్మెల్సీ తాతామధుసూదన్ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సుభిక్షమైన పాలనలో తెలంగాణ రాష్ట్రంలోని పల్లెల ముఖ చిత్రాలు మారాయన్నారు. వైరా నియోజకవర్గంలోని గొల్లపూడి గ్రామంలో సీసీ గురువారం తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవం వేడుకలలో జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తో కలిసి ఎమ్మెల్యే రాములు నాయక్ హాజరైయ్యారు. అనంతరం గ్రామ పంచాయతీ భవన్, రైతు వేదికలను వారు ప్రారంభించారు. సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: నాడు ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతంలోని పల్లెలు గుక్కెడు నీటి కోసం తల్లడిల్లి పోయే వారిని, రైతులు సాగుకు చేసుకునేందుకు నీళ్లు లేక వలస బాట పట్టి గ్రామాలను వీడి నిస్సహాయంగా ఇతర ప్రాంతాలకు తరలి వెళ్ళిపోయే వారని, కానీ ప్రస్తుతం ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో మన పల్లెల ముఖ చిత్రం మారింది తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సుపరిపాలనతో తెలంగాణ రాష్ట్రములోని ప్రతి



గ్రామంలో సీసీ రోడ్లు, హరితహారం ద్వార పచ్చని చెట్లు, రైతు వేదికలు, వైకుంఠధామాలు, పల్లె ప్రకృతి వనాలు, ఎల్ఈడీ లైట్లు, డంపింగ్ యార్డులు, ఇంటింటికీ మిషన్ భగీరథ ద్వారా తాగు నీరు , మిషన్ కాకతీయ చెరువులతో మన పల్లెలు తిరిగి ప్రాణం పోసుకున్నాయి అని తెలిపారు. అంతేకాకుండా అతి తక్కువ సమయంలోనే స్వయం




పాలనతో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాలు అందజేస్తున్న తీరు దేశానికే ఆదర్శంగా నిలుస్తూ జాతీయ అవార్డులు కూడా సాధించుకోగలిగామని ఇది తెలంగాణ ప్రజలంతా గర్వించదగ్గ విషయం అని కొనియాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పాలనపై రాజకీయ లబ్ది పొందేందుకు ప్రతిపక్ష నేతలు నోటికొచ్చినట్లు మూర?ంగా మాట్లాడడం సిగ్గుచేటు అని తెలిపారు. నాటి గ్రామాలు నేటి అభివృద్ధి చెందిన గ్రామాల ముఖచిత్రం చూస్తుంటే ఈ ప్రతిపక్ష నాయకులకు మార్పు కనపడటం లేదా ? అని ప్రశ్నించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ కి హాట్రిక్ విజయం అందించి, స్థానిక ఎమ్మెల్యే రాములు నాయక్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని మరోసారి బిఆర్ఎస్ ప్రభుత్వానికే పట్టం కట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ పసుపులేటి వినోద, పసుపులేటి మోహన్ రావు, ఎంపీపీ పావని, ఎంపీటీసీ వెంకట నరసింహ, జడ్పిటిసి కనకదుర్గ, మార్కెట్ చైర్మన్ బిడికే రత్నం, కృష్ణార్జున్ రావు, ముత్యాల వెంకట అప్పారావు, సీతారాములు, మురళీకృష్ణ, పెరుమళ్ళ కృష్ణమూర్తి, ఎంపీడీవో శ్రీదేవి, ఏవో పవన్, ఏడి బాబురావు, డిఆర్ వెంకట్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.